మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
కావలెను
'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076



మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
ఆదివారం | 17 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 9



# కార్మిక క్షేత్రంలో వందలాది మండపాల్లో
# గణపతి విగ్రహాలు



మంచిర్యాల, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): వినాయక చవితి అంటే పెద్ద పండుగ. విఘ్నేశ్వరుడు సర్వ కాలములలో ప్రథమ పూజ్యుడు, సర్వ విఘ్నాలన్ని తొలగించి కాపాడుతాడని ,విఘ్నములను,దుష్ట శక్తులను తొలగిస్తాడని భక్త జనుల ప్రగాఢ నమ్మకం. ఈనెల 18న వినాయక చవితి. దసరా, దీపావళి, సంక్రాంతి లాంటి ఎన్నో పండుగలు కూడా పెద్ద పండుగలే. ఐతే ఓ బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్య అంటూ గణ నాథుడైన విఘ్నేశ్వరున్ని సమస్త భక్త ఘనంగా మొక్కులు మొక్కుతుంటారు. తమ కోర్కెలు తీర్చమని ,కష్టాలు తొలగించమని ఇంకా మనస్సు లో ఉన్న కోర్కెలతో ఆ దేవదేవున్ని వేడుకుంటారు భక్తులు. మండపాలు, పందిళ్ళు, విగ్రహాలు, ప్రతి రోజు పూజలు, ఉండ్రాళ్ళు, రక రకరకాల నైవేద్యాలు, పులిహోర ఇలా వినాయకచవితి రోజు మొదలు కొని నవరాత్రుల వరకు భక్తి శ్రద్ధలతో వినాయకుణ్ణి పూజిస్తుంటారు. వాడ వాడల నవరాత్రుల్లో కోలాహలం, సందడే సందడి . ఇక హైదరాబాద్‌లో ఖైరతాబాద్ లో పెద్ద వినాయ కుడు కొలువు తీరితే మిగిలిన ప్రాంతాల్లో బుజ్జి ( చిన్న) గణ నా యకుడు మొదలుకొని కొంచం పెద్ద పెద్ద గణ పతుల విగ్రహాలను మండపాల్లో నిర్వాహకులు ఏర్పాటు చేస్తుంటారు.

**: సింగరేణి కార్మిక క్షేత్రం లో కోలాహలమే:**

మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్ ,శ్రీరాంపూర్ ,మందమర్రి,రామకృష్ణాపూర్ ,బెల్లంపల్లి, కొమురంభీం జిల్లాలోని గోలేటి ,మాదారం , పెద్దపల్లి జిల్లాలోని రామగుండం , వరంగల్ జిల్లాలోని భూపాల్ పల్లి , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ,ఇల్లందు,మణుగూరు తదిర ప్రాంతాలు సింగరేణి ప్రాంతాలు. ఈ ప్రాంతాల్లోని కార్మిక వాడల్లో , మార్కెట్ ఏరియాల్లో గణనాథుని వివిధ పేర్లతో వందలాది మండపాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ. ప్రతి రోజు రకరకాల ప్రసాదాలు వండుకుని మండపాల వద్దకు వెళ్లి అత్యంత భక్తీ శ్రద్ధలతో పూజల్లో పాల్గొని నైవేద్యాన్ని నివేదిస్తుంటారు. రాత్రుల్లందు భజనలు,కోలాటాలు, రికార్డింగ్ డ్యాన్సులు సరే మిగతా 2లో..

## ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అందరు సహకరించాలి

### టోల్ ఫ్రీ, క్యూఆర్ కోడ్ గోడప్రతి ఆవిష్కరణ

### ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు సుదర్శన్ రెడ్డి



## పర్యావరణహితమైన మట్టిగణపతి విగ్రహాలను పూజించాలి

### మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి, సెప్టెంబర్ 16(మనం ప్రతినిధి)పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రజలకు పిలుపునిచ్చారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు అరుణశ్రీ, శ్యాం ప్రసాద్‌లాల్‌లతో కలిసి మట్టి వినాయక విగ్రహాలను శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశంలో అనేక మతాలు ఉన్నప్పటికి ప్రతి ఒక్కరి సంప్రదాయం ఇతరులకు సహాయం చేయడం, పర్యావరణ పరిరక్షణ గురించి చెబుతాయని తెలిపారు. మన దేశంలో ప్రతి వర్గాలకు చెందిన వారందరూ కలిసి అన్ని పండుగలు ఘనంగా జరుపుకుంటారని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరూ తాముచేసే పని ప్రారంభించే మందు ఎలాంటి విఘ్నాలు కలగవద్దని వినాయకుడిని పూజించుకుంటారని, మన జిల్లాలో ప్రారంభించే ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎలాంటి నిఘ్నాలు కలుగకుండా సకాలంలో పూర్తయ్యే దిశగా ఆశీర్వదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నామని అన్నారు. రాబోయే సంవత్సరంలో మట్టి గణపతులను మన జిల్లాలోనే తయారు చేసుకుని మరింత అద్భుతంగా పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని



జిల్లా కలెక్టర్ అన్నారు. పర్యావరణహితమైన మట్టి గణపతులను పూజించి ఆదేవున్ని ఆశీర్వాదాన్ని ప్రతి ఒక్కరూ పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన పర్యావరణం కలుషితమవుతుందని, దీని నివారణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ మాట్లాడుతూ హైందవ సంప్రదాయం పర్యావరణాన్ని మిగతా 2లో..

## కార్మిక క్షేత్రంలో వందలాది మండపాల్లో

# గణపతి విగ్రహాలు




మొదటి పేజీ తరువాయి..

సరి.ఇక నిమజ్జనం రోజు లారీలు,ట్రాక్టర్లు ఇతర వాహనాలతో నిమజ్జన కార్యక్రమం కన్నుల పండుగా సాగుతుంది పిల్లలు,పెద్దలు,మహిళలు,యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. గణపతి భప్పా మోరియా అంటూ చిందులే చిందులు. అనంతరం మంచిర్యాల,నస్పూర్ ,శ్రీరాంపూర్ ప్రాంతాలవారు స్మీపాలో ఉన్న మంచిర్యాల, ముల్కల్ల ,నస్పూర్, గోదావరి ఖని దరి దాపుల్లో గల గోదావరి నదిలో నిమజ్జనం చేస్తారు. ఇక్కడ ప్రతి ఒక్కరు గమనించాలిసిన విషయం ఏమిటంటే ..ఇన్ని వేల గణనాథుల విగ్రహాల తయారీ. ఇవి రాత్రికి రాత్రే తయారయ్యేవి కావు. కనీసం రెండు నుంచి మూడు నెలలపాటు అనగా ప్రతి ఏడాది ఆగస్టు లేదా సెప్టెంబర్ నెలల్లో వచ్చే వినాయక చవితి పండుగ కోసం సింగరేణి కార్మిక క్షేత్రంలో అవసరమైన విగ్రహాలను కష్టపడి వేలాది కిలోమీటర్ల సుదూర ప్రాంతాల నుంచి వచ్చే కళాకారుల శ్రమ,వారి పనితనం అనే చెప్పాలి. ఎక్కువగా రాజస్థాన్ ,గుజరాత్ రాష్ట్రాలనుంచి ఇక్కడికి ఒక మూడు నెలల ముందే పెళ్ళాం,బిడ్డలతో వచ్చి రాత్రింబగళ్ళు పనిచేస్తే గానీ పండుగ సమీపం లోగా విగ్రహాలు తయారు కావు . వీరిని మంథని, రామగుండం ,బెల్లంపల్లి ,మంచిర్యాల,జన్నారం లకు చెందిన గుత్తేదారులు మాట్లాడుకుని అక్కడి నుంచి తీసుకువచ్చి విగ్రహాలు వారి షాపుల్లో తయారు చేయిస్తుంటారు.

**పొట్ట కూటి కోసం తిప్పలు తప్పవు**

**ః దినేశ్ , కళాకారుడు , రాజస్థాన్.**

మంచిర్యాల జిల్లా నస్పూర్ లోని ఒక గుత్తేదారు షాపులోని ఒక (కూలీ) కళాకారుడు దినేశ్ మాటల్లో చెప్పాలంటే తనకు అక్షరం ముక్క రాదనీ, ఆర్థిక పర్శితుల వల్ల చదువుకోలేదని, మూడు నాలుగు నెలల ముందే పెళ్ళాం,బిడ్డలతో వచ్చి రాత్రింబగళ్ళు పనిచేస్తామని, రంగులు అద్ది గణనాధులను తయారు చేస్తామన్నారు. విగ్రహాలను బట్టి, తమ కష్టాన్ని బట్టి లక్ష నుంచి రెండు లక్షల దాకా ఇస్తారని తెలిపారు. మా అన్న, ఇతర బంధువులు కూడా ఇక్కడ కు వచ్చి పనిచేస్తున్నట్లు తెలిపాడు.

**ః అమ్మకాలు బాగానే ఉంటున్నాయిః**

**ః సంపత్, గుత్తేదారు నౌకరు**

వినాయక చవితి పండుగ సీజన్‌లో విగ్రహాల అమ్మకం బాగానే ఉంటుందని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడటం లేదని, కృత్రిమ రంగులతో నే విగ్రహాలు తయారుచేసారని తెలిపారు. విగ్రహం పొడవు, వెడల్పును బట్టి రేట్ ఉంటుందని, 8-9 ఫీట్ల విగ్రహం ఖరీదు విగ్రహ రూపం ను బట్టి 18 నుంచి 22 వేలవరకు ఉంటుందన్నారు. ఇక ఆరున్నర లేదా 5 ఫీట్ల విగ్రహం ఖరీదు 12 నుంచి 16 వేల వరకు ఉంటుందని తెలిపారు. వినాయక చవితి పండుగ తర్వాత వెంట వెంటనే దసరా పండుగ కోసం దుర్గా మాత విగ్రహాలు కూడా రెడీ అవుతుంటాయని తెలిపారు.

## సీనియర్ సిటిజన్‌ల భద్రత కోసం

# వాలంటీర్ కమిటీలు

### సిపి రెమా రాజేశ్వరి



గోదావరిఖని, నవంబర్ 15 (మనం న్యూస్): సీనియర్ సిటిజన్ ల భద్రత,సహాయం కోసం వాలంటీర్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి తెలిపారు. శనివారం రామగుండం కమిషనరేట్ పరిధి లో 40 వాలంటరీ కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ల పరిధిలోని పోలీస్ స్టేషన్ లలో సీనియర్ సిటిజన్లకు అర్థవంతమైన, సమర్థవంతమైన రక్షణ,భద్రత కల్పించడానికి వాలంటీర్ల టీమ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీసులు సీనియర్ సిటిజన్లలో ఉన్న అభద్రత భావాన్ని తొలగించడం ద్వారా వారిలో విశ్వాసాన్ని నింపుతారని,వైద్య సహాయంతో సహా అత్యవసరమైన సేవలను పొందేలా అండగా ఉంటారని తెలిపారు.ప్రజలు సీనియర్ సిటిజనుల సంరక్షణలో భాగస్వాములు కావాలని,వారిపై జరుగుతున్న నేరాలు,అఘాత్యాలు, కుటుంబ సభ్యులు బాగోవులు చూడకుండా ఇబ్బంది పెట్టె విషయాలు పోలీస్ అధికారులకి సమాచారం అందించాలని సీపీ ప్రజలను కోరారు.గణేష్ నవరాత్రుల పండుగ తరువాత సీనియర్ సిటిజెన్ ల సంరక్షణకు సంబంధించి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.వృద్ధులను మానసికంగా, శారీరకంగా వేధించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

## పర్యావరణహితమైన మట్టిగణపతి విగ్రహాలను పూజించాలి

మొదటి పేజీ తరువాయి..

ప్రేమిస్తుందని, ఆపర్యావరణ సంరక్షణ దిశగా మనమంతా మట్టి గణపతులను పూజించాలని ఆయన కోరారు. వినాయక చవితి పండుగను, నవరాత్రి ఉత్సవాలను మనమంతా పోటి తత్వంతో కాకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ మధుసూధనశర్మ, డి.ఎం. సివిల్ సప్లై ఏ.డి మైన్స్, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, తహాసీల్దార్ రాజ్‌కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు ప్రకాష్, పద్మావతి, కలెక్టరేట్ సిబ్బంది ఆర్.పీ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకుంటే ఉత్తమ పౌరులుగా రాణించవచ్చు

### జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 16(మనం న్యూస్ ): చట్టాలపై అవగాహన పెంచుకుంటే సమాజంలో ఉత్తమ పౌరులుగా రాణించవచ్చని జూనియర్ సివిల్ జడ్జి అసదుల్లా షరీఫ్ అన్నారు. శనివారం స్థానిక మోడల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి అసదుల్లా షరీఫ్ మాట్లాడుతూ కేవలం సంప్రదాయ విద్యపై అవగాహనా ఉండటం కంటే రాజ్యాంగం, దేశ చట్టాలపై అవగాహన పెంచుకుంటే సమాజంలో మంచి పౌరులుగా రాణించవచ్చున్నారు. బాధ్యతలు, హక్కులు మనకు తెలిసినప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని తెలుసుకొని వారి హక్కులను సాధించుకోవాలన్నారు.చదువుతో పాటు విద్యార్థులు డిగ్రీ తర్వాత న్యాయవిద్య వైపు దృష్టి సారించాలని కోరారు.సమాజంలో జరుగతున్న మార్పులు గమనించి, చట్టాల ద్వారా అట్టడుగు స్థాయి వారికి న్యాయం కల్పించినప్పుడే సమాజ అభ్యున్నతి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగయ్య, న్యాయవాదులు అక్కల శ్రీధర్,రెడ్డిమల్ల ప్రకాశం, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## హైబ్రిడ్ తాటి విత్తనాలను నాటిన ఎంపిపి శ్రీలత

కొత్తపల్లి, సెప్టెంబర్ 16 (మనం న్యూస్)ః ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ప్రత్యేకంగా బీహార్ నుండి తెప్పించిన హైబ్రిడ్ తాటి విత్తనాలను కొత్తపల్లి మండలం ఎలగందల్ గ్రామంలో శనివారం ఈతవనంలో నాటారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై తాటి విత్తనాలను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీలత మాట్లాడుతూ తాటి చెట్లు పొడవుగా పెరగడం వలన ప్రతి సంవత్సరం తాటి చెట్టు పై నుండి పడి మరణించే గీత కార్మికుల సంఖ్య పెరిగిపోతుందన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన వినోద్ కుమార్ బీహార్ రాష్ట్రం నుండి తాటి విత్తనాలను ప్రత్యేకంగా తెప్పించడం జరిగిందన్నారు. ఈ తాటి చెట్లు ఈత చెట్ల వలె చిన్నగా ఉండి, దాదాపు ఐదు ఆరు సంవత్సరాల్లోనే కల్లు గీతకు వస్తాయని వివరించారు. ఈ అవకాశాన్ని గౌడ కులస్తులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ షర్మిల ప్రకాశ్, ఎంపీటీసీ మంద రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ బోనాల నరేష్, కార్యదర్శి విజయలక్ష్మి గార్లు ఎక్సైజ్ ఎస్సైలు స్వప్న, సింధు ఎక్సైజ్ సిబ్బంది మరియు గౌడ సంఘం అధ్యక్షుడు ఆరె పర్శరాం గౌడ్, గౌడ సంఘం సభ్యులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్య యాత్ర కరపత్రం ఆవిష్కరణ



హుజురాబాద్ రూరల్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్)ః పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమోక్రటిక్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా చైతన్య యాత్ర కరపత్రాన్ని ఆ పార్టీ నాయకులు శనివారం పట్టణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమోక్రటిక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం రఘు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిపోయిందని రోజు రోజుకు అప్పులు పెరుగుతున్నాయని ఆందోలన వ్యక్తం చేశారు. నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్రంలో ప్రజా చైతన్య యాత్రను నిర్వహించడం కోసం అక్టోబర్ 1 నుండి 15వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాను సందర్శించి ఆయా జిల్లాల పరిధిలో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి నేషనల్ కమిటీ తెలంగాణ రాష్ట్రానికి రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, రాష్ట్ర సహాయ కార్యదర్శి సందేళ్ల వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ములుగు రమేష్, కాటిక రవి, వై.రమేష్, జె.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా చరిత్ర అజరామరమైంది

## కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్

## సజీవ కిరణాలు పుస్తకావిష్కరణ



కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): నిజాం సైన్యం ఆగడాలకు తిరుగుబాటు బావుటా ఎగురవేసిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా చరిత్ర అజరామరమైనదని బహుభాషా కోవిదులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్ అన్నారు. శనివారం కరీంనగర్ ఫిలింభవన్ లో ఏర్పాటు చేసిన 'సజీవ కిరణాలు' పుస్తకావిష్కరణ చేసిన అనంతరం నలిమెల భాస్కర్ మాట్లాడుతూ... సిరిసిల్ల గెరిల్లా పోరాటంతో పాటు ఆంధ్ర మహాసభలు నిర్వహించిన ఘనమైన చరితను అందిపుచ్చుకున్న కరీంనగర్ జిల్లా ఘనకీర్తి గతంలో వెలుగులోకి వచ్చింది తక్కువేనన్నారు. బద్దం ఎల్లారెడ్డి లాంటి యోధుల పోరాట పటిమ, చాందాలో మిలటరీ క్యాంపు ఏర్పాటుకు మూల కారణమైన గులుకోట శ్రీరాములు, మహ్మదాపూర్ గుట్టల్లో జరిగిన ఎన్ కౌంటర్ లో మరణించిన అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతి రెడ్డి, అమృత్ లాల్ శుక్లా, చెన్నమనేని రాజేశ్వర్ రావు లాంటి యోధానయోధులు చేపట్టిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తోందన్నారు. అంతేకాకుండా శాంతియుత పోరాటం వైపు అడుగులు వేసిన రఘునాథ్ రావు కాచె వంటి వారు, వెంకట రాజన్న అవధాని వంటి వారి పోరాటం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవల్సిన అవసరం ఉందని నలిమెల భాస్కర్ అభిప్రాయపడ్డారు. పివి నరసింహారావు ఆనాడే నైజాం ప్రభుత్వం చేస్తున్న దాష్టికాలను కళ్లకు కట్టినట్టుగా కథనాలు రాసి ఇక్కడ జరుగుతున్న వాస్తవ పరిస్థితులను యావత్ ప్రపంచానికి తెలియజేశారన్నారు. నిజాం ప్రభుత్వంలోని పోలీస్ స్టేషన్లు, ఔట్ పోస్టులపై దాడులు చేయడమే కాకుండా అప్పటి పోలీసు అధికారులను కూడా మట్టుబెట్టి ఎదురొడ్డి పోరాట పటిమ కనబర్చారన్నారు. గట్టెపల్లి మురళీ ధర్ రావును హత్య చేసేందుకు నిజాం సైన్యం పథకం పన్నారంటే ఆ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేయడమే కారణమన్నారు. మానాల అడవుల నుండి మహదేవపూర్ సరిహద్దు ప్రాంతం వరకు కూడా ఆనాటి యోధులు అందించిన త్యాగాల వల్లే నిజాం ఏరియా అంతా కూడా భారత్ లో విలీనం కావల్సి వచ్చిందన్నారు. అయితే ఎంతో ఘనమైన పోరాట చరిత్ర మాత్రం అనుకున్నంతగా వెలుగులోకి రాలేదని నలిమెల భాస్కర్ అన్నారు. హైదరాబాద్ స్టేట్ విముక్తి కోసం జరిగిన పోరాటంలో నల్లగొండ, వరంగల్ పోరాటాల గురించి వెలుగులోకి వచ్చింది కానీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోరాటం గురించి మాత్రం రాలేదన్నారు. అయితే ఆ లోటు లేకుండా చేసిన ఘనత 'సజీవ కిరణాలు' పుస్తక రచయిత రేపాల నర్సింహారాములుకే దక్కుతుందన్నారు. కండక్టర్ ఉద్యోగాన్ని వదిలేసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అంతటా తిరుగుతూ మూలాలతో కూడిన చరిత్రను పుస్తక రూపంలో తీసుకరావడం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఇంతటి ఘనమైన చరిత్ర దాగి ఉన్న ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదివినట్టయితే కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని పోరాట పటిమ గురించి అర్థమవుతుందని నలిమెల భాస్కర్ అన్నారు. ప్రముఖ రచయిత అన్నవరం దేవేందర్ పుస్తక పరిచయం చేస్తూ గౌరవెల్లిలో ఆనాటి నిజాం సైన్యం చేసిన ఆగడాలను కళ్లకు కట్టినట్టుగా వివరించారు. నిజాం నిరంకుశత్వాన్ని ఎదురించినందుకు ఆనాటి యోధులతోనే సమాధులు తవ్వించి వారినే అందులో వేసి చంపేశారని ఇలాంటి కన్నీటి గాథల యదార్థాన్ని క్రోడీకరించి 'సజీవ కిరణాలు' పుస్తకాన్ని రచించిన రేపాల నర్సింహ రాములు చేసిన శ్రమ కీర్తించదగినదన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నిజాం సంస్థానాన్ని భారత్ లో విలీనం చేసేందుకు చేపట్టిన అతి వాద, మిత వాదుల పోరాటం గురించి కళ్లకు కట్టినట్టుగా వివరించారన్నారు. ఇంతటి గొప్ప చరిత్రను వెలుగులోకి తీసుకొచ్చిన ఈ పుస్తకం నేటి తరం చదివితే ఆనాటి యోధులు చేసిన వీరోచిత పోరాటాల గురించి తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత రేపాల నర్సింహరాములు, స్వాతంత్ర్య సమర యోధుల వారసులు గులాబీల మల్లారెడ్డి, ఎస్ సంపత్ కుమార్, గుల్కోట శ్రీకాంత్, తూమోజు జగదీశ్వరా చారి, అనభేరి మనవరాలు వాసంతి, శివనాద్రి ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



హుజురాబాద్ రూరల్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు వొడితల రాజేశ్వర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం బిఆర్ఎస్ యువనేత వొడితల ప్రణవ్ బాబు ఆర్థిక సహాయం అందజేశారు. మున్సిపల్ పరిధిలోని 19వ వార్డుకు చెందిన మాచర్ల సుజాత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట 19వ వార్డు బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గోస్కుల రాజ్ కుమార్, నాయకులు పొకాల మధుకర్ రెడ్డి, టేకుల శ్రావణ్ ,రాకేష్ ,వెంకటేష్ ,సాయి, బండ నవీన్,విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిరా హాస్పిటల్‌లో 27 ఉచిత ఆపరేషన్లు



కరీంనగర్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): నగరంలోని కోర్టు చౌరస్తాలో గల అఖిరా హాస్పిటల్ న్యూరో ట్రామాకేర్ సెంటర్ నిర్వహించిన 10 రోజుల ఉచిత స్పైన్, బ్రెయిన్ ఆపరేషన్లు శుక్రవారం నాటికి పూర్తయినట్లు ఆస్పత్రి న్యూరో సర్జన్ డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి చాలా రకాల ఇబ్బందులతో పేషెంట్లు వచ్చారని, వారిలో ఆపరేషన్ అవసరమయిన వారిని గుర్తించి 27 శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 16 డిస్క్ ఆపరేషన్లు, ఐదు స్పైన్ ఫిక్షేషన్, మూడు సర్వైకల్ స్పైన్, మూడు బ్రెయిన్ ఆపరేషన్లు చేసినట్లు తెలిపారు. 24 మంది పేషెంట్లు డిశ్చార్జ్ అయ్యారని మిగతా వారు డిశ్చార్జి కావాల్సింది ఉందన్నారు. హాస్పిటల్ సీఈవో బద్దం దీపక్ రెడ్డి, చీఫ్ ఇంచార్జ్ అంకం భరత్ మాట్లాడుతూ ఉచిత శిబిరంలో మంచి స్పందన లభించిందని, నిరుపేద పేషెంట్లకు ఉచితంగా ఆపరేషన్ చేయడం చాలా సంతోషంగా ఉందని, ప్రతియేటా ఇలాంటి ఉచిత శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. తమ ఆస్పత్రిలో స్పైన్, బ్రెయిన్ సమస్యలతో ఇబ్బందిపడే వారికి న్యూరో సర్జన్ 24 గంటలు అందుబాటులో ఉంటారని, మిగతా అన్ని రకాల మెరుగైన వైద్యసేవలు అందిస్తామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్ ఎమర్జెన్సీ ఫోన్ నెంబర్ 9959545555లో సంప్రదించాలని సూచించారు.

## విజయభేరి సభను విజయవంతం చేయాలి



హుజురాబాద్ రూరల్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): తుక్కుగూడలో ఆదివారం నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలను పన్నుల రూపంలో ఇబ్బంది పెడుతూ బడా బాబులకు రాయితీలు ఇచ్చిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోయిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సోనియాగాంధీ సభ పాల్గొనున్న విజయభేరి సభకు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్ జిల్లా మహిళా నాయకురాలు ఆలేటి సుశీల పట్టణ అధ్యక్షురాలు ఏ మూల పుష్పలత మైనార్టీ అధ్యక్షులు అప్సర్ నాయకులు కొలిపాక సారయ్య అప్పాల రఘుపతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రంథాలయాన్ని ప్రారంభించిన శ్రీరామ్‌శ్యామ్

జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): మండలంలోని మాచనపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని స్థానిక జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచనపల్లి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేసినందుకు ఆనందంగా ఉందని, దీన్ని గ్రామ ప్రజలు, ముఖ్యంగా యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధునిక ప్రపంచీకరణలో గ్రంథాలయాలు మరుగున పడ్డాయని విచారణ వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జమ్మికుంట గ్రంథాలయశాఖ అధ్యక్షులు కనక లక్ష్మి, గ్రామ సర్పంచ్ కల్పన తిరుపతిరెడ్డి, ఎంపిటిసి సభ్యులు రాజారావు, ఉపసర్పంచ్ శ్రీకాంత్, బండారి రమ సదానందం, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభను విజయవంతం చేయాలి

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సదయ్య




జమ్మికుంట, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): హైదరాబాదులోని తుక్కుగూడ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య పిలుపునిచ్చారు. శనివారం కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయపతాకాన్ని ఎగరవేసి సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాల అరాచకాలను నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకు తీసుకువెళ్లాలన్నారు. ఈ సమావేశంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మత్స్య శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి రాకేష్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ హుజురాబాద్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సలీం లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో,,

# టెట్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష సందర్భంగా నిర్లక్ష్యం వహించిన అధికారులను సస్పెండ్ చేయాలని కోరుతూ శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా టెట్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్‌లు మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు చాలా సెంటర్లలో ప్రశ్నాపత్రాన్ని అభ్యర్థులకు అరగంట ఆలస్యంగా అందించారన్నారు. అంతేకాకుండా ఒక సెంటర్ కు వెళ్లాల్సిన పేపర్ ను మరొక సెంటర్ కు పంపించారని, దీని ద్వారా పేపర్ రాస్తున్న అభ్యర్థులు అయోమయానికి గురైనట్లు తెలిపారు. పరీక్ష నిర్వహిస్తోన్న సమయంలోనే మెడికల్ కళాశాల ప్రారంభానికి వచ్చిన మంత్రి కేటీఆర్ అంబేద్కర్ చౌరస్తాలో కృతజ్ఞత ర్యాలీ నిర్వహించడం ద్వారా అధికారులందరూ అయోమయానికి గురై నిరుద్యోగులకు నష్టం చేశారన్నారు. జిల్లా కేంద్రంలో 144 సెక్షన్ అమలులో ఉండంగా కృతజ్ఞత ర్యాలీ నిర్వహించి అభ్యర్థులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సిగ్గుచేటన్నారు. పట్టణంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయి పరీక్ష రాసిన అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా సక్రమంగా నిర్వహించలేని దుస్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగుతోందని విమర్శించారు. గతంలో టీఎస్పీఎస్సీ పేపర్లు, టెన్త్ పేపర్ లీకేజ్ తోనే ఎంతోమంది విద్యార్థులు, నిరుద్యోగులు నష్టపోయారని ఈ సారి టెట్ ప్రశ్నాపత్రాన్ని మార్చి ఇవ్వడంతో మరింత మంది నిరుద్యోగులకు అదే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు 20 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం దాదాపు 5వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకే నోటిఫికేషన్ విడుదల చేయడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. కేటీఆర్ పర్యటన రోజు అధికారులు చేసిన తప్పిదానికి అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. వెంటనే టెట్ అధికారులను సస్పెండ్ చేయాలని భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల నిరుద్యోగుల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెండేల ఆదిత్య, బొప్ప సాయి చరణ్, నెదురీ శ్రీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ చంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు



జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్)ః టిప్పర్ అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన లింగయ్య, మొగిలయ్యలు శనివారం జమ్మికుంట పట్టణంలో పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో కోరపల్లి క్రాస్ రోడ్డు వద్ద మట్టి తరలిస్తున్న టిప్పర్ అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో లింగయ్య, మొగిలయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. దీన్ని గమనించిన స్థానికులు 108, పోలీసులకు సమాచారమందించి, క్షత గాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## పంచాయతీ కార్మికుల ధర్నా

జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించి, ఎంపిడివోకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గతంలో సమ్మె చేసిన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో తిరిగి సమ్మెను సాగిస్తామని తెలిపారు. ఇప్పటికైనా మంత్రి ఇచ్చిన హామీలను నెరవేరిస్తే సమ్మెను మానుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్. మండల అధ్యక్షులు పెరుగు అశోక్. కార్యదర్శి ఏండిగ, రవీందర్ రావు, వాసాల సారయ్య, మేక మల్ల రాము, తిరుపతి, అశోక్, రవి, మొగిలి, తిరుపతి, ఓదెలు, ఉమా, మానస, వనిత, లక్ష్మి, తో పాటు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): 75వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా రామకృష్ణాపూర్ సిపిఐ కార్యాలయంలో పట్టణ కర్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్,సూపర్ బజార్ సెంటర్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిట్టపెల్లి శ్రీనివాస్,ఎండీ అక్బర్ అలీ లు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి 10 లక్షల ఎకరాల భూమిని 3 వేల గ్రామ ప్రజలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదేనని అన్నారు,భూస్వాములు పెత్తందారుల అరాచకాలకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,చాకలి ఐలమ్మ,ఆరుట్ల కమల ,మల్లు స్వరాజ్యం,నల్ల నరసింహులు ఎంతోమంది కమ్యూనిస్టులు పోరాడారని తెలిపారు వారి పోరాటం ఫలితంగానే నేటి నిరంకుశ పాలన పెత్తం దారి వ్యవస్థల నుంచి విముక్తి కలిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి పౌల్,కాదండి సాంబయ్య,వనం సత్యనారాయణ, డి హెచ్ పీ ఎస్ నాయకులు మరపెల్లి రవి,సీపీఐ నాయకులు జంగపెల్లి సత్యనారయణ,గొడిసెల గురువయ్య,కారుకూరి రాయలింగు, ఏ ఐ వై ఎఫ్ నాయకులు ఈరవెని రవీందర్,మమిదాల సత్యం,చిరంజీవ, ఏఐటియుసి




నాయకులు అన్నవెని సారయ్య, బోయపోతుల కొమురయ్య, మాదాసు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



మానకొండూర్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్)ః 18 బిసి కులాలకు 13వేల కోట్లతో 'విశ్వకర్మ యోజన' అనే పథకాన్ని ప్రారంభిస్తోన్నందుకు హర్షిస్తూ మండల కేంద్రంలోని పల్లె మీద చౌరస్తాలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం లక్ష్మణాచారి, కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా ప్రబారి, బిజెపి జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, నియోజవర్గ ఇన్చార్జి గడ్డం నాగరాజు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ప్రధానమంత్రి విశ్వకర్మలను పట్టించుకోలేదని, నరేంద్ర మోడీ ప్రభుత్వం విశ్వకర్మల అభ్యున్నతి కోసం 13 కోట్లతో విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. ఈ పథకం ద్వారా దేశంలో 30 లక్షల విశ్వకర్మలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని శ్రీనివాస్ గౌడ్, మానకొండూర్, గన్నేరువరం మండలాల అధ్యక్షులు అధ్యక్షులు రాపాక ప్రవీణ్, నగునూరి శంకర్, నాయకులు సోన్నాకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, కనుకుంట్ల ఆంజనేయులు, చొప్పరి అశోక్, మార్కొండ రమేష్ పటేల్, భాషా బోయిన ప్రదీప్ యాదవ్, ఆరెల్లి శ్రీహరి, దురిశెట్టి రమేష్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నందగిరి బలరాం, పూసాల సాయికుమార్, బండి అఖిల్ గౌడ్,బోయిని అభిషేక్ ,కొంకటి అనిల్,వనపర్తి బ్రహ్మయ్య, ఆనంతోజు సత్యనారాయణ, గుగ్గిల లక్ష్మీనారాయణ, నందగిరి రాజు, బ్రహ్మోజు సత్యం పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 16 (మనం న్యూస్)ః కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభిస్తోన్నందుకు హర్షిస్తూ బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుమ్మరి శంకర్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పెట్టుబడిదారుల వల్ల చేతివృత్తిదారులు భూములు కోల్పోయారని, వ్యవసాయానికి దూరమయ్యారని, దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. కులవృత్తిదారులు పెత్తందార్ల ఒత్తిళ్లకు లొంగి కుల వృత్తికే అంకితమయ్యారని తెలిపారు. అలాంటి వారికి లబ్ధి చేసేందుకే సెప్టెంబర్ 17వ తేదీన మోడీ పుట్టినరోజును పురస్కరించుకుని ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు. దీనివల్ల దాదాపు 30 లక్షల విశ్వకర్మ కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నట్లు తెలిపారు. పెట్టుబడిదారులు, పెత్తందార్లకే పెద్దపీట వేసేలా గత పాలకుల ఆలోచన విధానాలు ఉండేవని ఆయన విమర్శించారు. గ్లోబలైజేషన్, లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, ఇండస్ట్రిలైజేషన్ పోటీతత్వానికి తట్టుకోలేక, వృత్తులను వదుకోలేక లక్షల కుటుంబాలు చేతి వృత్తులపైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అందుకే ప్రధాని మోడీ కులవృత్తులవారి వృత్తి కౌశలాన్ని పెంపొందించేందుకు శిక్షణ, పరిశోధన, పరికరాల కల్పన, ఉత్పత్తుల నాణ్యత ప్రామాణికతకు మెరుగులు దిద్దడంతో పాటు ఆర్థిక సాయం అందించనున్నట్లు చెప్పారు. 13 వేల కోట్లతో విశ్వకర్మ స్కీంను ప్రవేశపెట్టారని, 30 లక్షల కుటుంబాలకు లబ్ధి జరగనుందన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు నాగసముద్రల సంతోష్,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి చెప్యాలా గంగాధర్, బీజేవైఎం మండల అధ్యక్షులు కొన్ని సంపత్, బోయిని రంజిత్, అనగోని అవినాష్, గంగం అనిల్, భూమల్ల ప్రశాంత్ ,పొన్నం కృష్ణ, మేకల మల్లేశం, అమ్ముల అశోక్, చింతలపల్లి రాజిరెడ్డి, లుంకోజు చంద్రం,గైని శ్రీనివాస్,గౌరవేని గౌరవేని శ్రీకాంత్,ఏగుర్ల శ్రీనివాస్,కంచె మహేందర్, మెరుగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరవ రోజు కొనసాగిన అంగన్వాడిల సమ్మె

మెట్ పల్లి, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): సమస్యల పరిష్కారం కోరుతూ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు చేపడుతోన్న నిరవదిక సమ్మెను శనివారం ఆరవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ తాము బిచ్చం ఎత్తుకోవడం లేదని, కష్టపడ్డా శ్రమకు జీవన భృతి కోరుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించడంలో అంగన్వాడీలు కూడా పోరాటం చేశారని గుర్తు చేశారు. అధికారులు మాత్రం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి మహిళా సంఘాలు రాసుకునే ఆర్పి లకు అంగన్వాడి సెంటర్లను అప్పజెప్పడం హేయమైన చర్య అని వాపోయారు. అంగన్వాడి సెంటర్లకు పంపించిన సరుకులకు తమ సంతకాలు తీసుకొని ఇప్పుడు ఆర్పీలకు అప్ప చెప్పడంతో సెంటర్లు, సెంటర్లోకి వచ్చే తల్లులు, సెంటర్ కు వచ్చే విద్యార్థులు పౌష్టికాహారం నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. కొన్ని సెంటర్లలో తాళాలు కూడా సరిగా వేయకపోవడంతో సరుకులు, సిలిండర్లు దొంగతనానికి గురయ్యాయి అన్నారు. ఈ అంగన్వాడి సెంటర్లను ఆర్పి లకు అప్పచెప్పే ముందు ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఒకటి గమనించాలని జూనియర్ డాక్టర్లు సమ్మె చేసినప్పుడు విధులకు వేరే అధికారులకు అప్పజెప్పలేదని మేము మాత్రం చేసిన పనికి జీవన భృతి కోరుకుంటే మా సెంటర్లను మాత్రం మహిళా సంఘాలకు చెందిన ఆర్పి లకు అప్పజెప్పడం విడ్డూరమన్నారు అంగన్వాడి ఉద్యోగులు తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో పోరాటం తప్ప మరో మార్గం లేదని సిఐటియు ఎఐటియుసి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పడి సెప్టెంబర్ 11 సోమవారం నుండి నిరవధిక సమ్మె చేయాలని కమిటీ నిర్ణయించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని. వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువమంది ఉన్నారని అన్నారు. గత 48 సంవత్సరాలుగా ఐసిడిఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. అయినా కనీస వేతనం పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర చట్ట భద్రత కల్పించి అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనంగా 26000 ఇవ్వాలని అన్నారు. పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10




లక్షలు, హెల్పర్లకు 5 లక్షలు చెల్లించాలన్నారు. అంతేకాకుండా వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలన్నారు. 60 సంవత్సరాల తర్వాత అంగన్వాడి ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం 5లక్షలు చెల్లించాలన్నారు. బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయించి ఐసిడిఎస్ కు సంబంధం లేని పనులు చేయించకూడదన్నారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని పక్కా భవనాలు మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని అన్నారు. డబుల్ సిలిండర్ అన్ని కేంద్రాలకు ఇవ్వాలని అన్నారు. జిపిఎస్ యాప్ రద్దు చేయాలని రోజుకు మూడుసార్లు ఫోటో పెట్టే విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి, ఏఐటీయూసీ అంగన్వాడి రాష్ట్ర కార్యదర్శి ఏ భాగ్యలక్ష్మి, మెట్ పల్లి అర్బన్ మాధస్తు లక్ష్మి, మాదాస్తు పద్మ, నజీమా, తిరుక్కో వేల శ్రీదేవి, విజయలక్ష్మి, సుమలత, మెట్ పల్లి రూరల్ కోలు సుమలత,దీప, మల్లాపూర్ మండల్ సంధ్యారాణి, రజిత, ఇబ్రహీంపట్నం మండల్ సమీం సుల్తానా, జి లక్ష్మి నర్సు , ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి ఉస్మాన్, రామిళ్ళ రాంబాబు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమ్‌సాగర్‌రావుకు ఘన సన్మానం

మంచిర్యాల, సెప్టెంబర్ 16 ( మనం న్యూస్ ) : ఎఐసిసి సభ్యులు, మంచిర్యాల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, రాష్ట్ర ఎన్నికల వ్యూహ రచన కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు చెన్నూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపి ఘనంగా శాలువా లతో సన్మానించారు. ఆయన ఆధ్వర్యంలో ఈ జిల్లాలో కాంగ్రెస్ అన్ని స్థానాల గెలుపు ఖాయమని అన్నారు. సన్మానం చేసినవారిలో పీసీసీ సభ్యుడు నూకల రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి తో పాటు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, చెన్నూర్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, చెన్న సూర్య నారాయణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాంధే రాంచెందేర్, కుర్మా రాజమల్లగౌడ్, మండల అధ్యక్షులు నీలయ్య, ఫయజుద్దీన్,బాపగౌడ్, మహేష్ ప్రసాద్ తివారి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల అంజి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజలింగు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతి కోసమే బిఆర్‌ఎస్ ప్రభుత్వ కృషి : ఎంపిపి వినీత



చిగురుమామిడి, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): రాష్ట్రంలోని రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సందర్భాల్లో అండగా ఉంటూ వారి అభ్యున్నతి కోసం పాటుపడుతోందని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పంట రుణమాఫీపై రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వినీత మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో చేపట్టనన్ని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. వ్యవసాయానికి 24గంటల విద్యుత్, రైతు బంధు, రుణమాఫీ, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలు అమలుచేస్తోన్న కెసిఆర్ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, ఏఈఓ ఫరీద్, హార్టికల్చర్ ఆఫీసర్ మంజువాణి, సహకార బ్యాంకు మేనేజర్, యూనియన్ బ్యాంకు మేనేజర్, రైతులు పాల్గొన్నారు.

# చంద్రబాబు క్షేమంగా ఉండాలని దర్గాలో ప్రార్థనలు



కొత్తపల్లి, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): టిడిపి అధితనేత చంద్రబాబు నాయుడు క్షేమంగా ఉండాలని, తక్షణమే జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు బసలత్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి మెహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ఆరెపల్లి దర్గాలోని అల్లాకు చాదర్ కప్పి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గంగాధర కనకయ్య ముదిరాజ్, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఎడ్ల వెంకటయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాణపు ఆగయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎర్రవెల్లి వినీత్,ఐ టి డి పి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి ఎర్రవెల్లిరవీందర్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు హసన్ మహమ్మద్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తీగుట్ల రమేష్, వాణిజ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఎలిమిళ్ళ కిషన్ ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు బోల్మాల సదానందం, పట్టణ అధ్యక్షులు రొడ్డ శ్రీధర్, తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అన్నవనేని రజిత, కొత్తపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆకుల కాంతయ్య, సీనియర్ నాయకులు రొడ్డ శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి మేకల రాజమల్లు, టిఎన్టియుసి నాయకులు తుంగబాబు, పోతుల రమేష్, షేక్ అహ్మద్, గౌస్ పాషా, షేక్ రియాజ్ అలీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి కృతజ్ఞత సభ పేరిట నిరుద్యోగులపై కక్ష్య సాధింపు చర్య

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): మెడికల్ కాలేజ్ ప్రారంభం సందర్భంగా తల పెట్టిన కృతజ్ఞతా సభ ముమ్మాటికి నిరుద్యోగులకు పై కక్ష సాధింపు చర్యలో భాగమే అని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ ,లంబాడా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్, టిఎస్ఎఫ్ జిల్లా నాయకులు మోత రాజిరెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నీళ్లు ,నిధులు, నియామకాల కోసం నిరుద్యోగ యువకులంతా కొట్లాడి ప్రాణ త్యాగాలు చేసి, తెచ్చుకున్న రాష్ట్రంలో గద్దెనెక్కిన బిఆర్ఎస్ ప్రభుత్వం, నీళ్ల నిధులు దోచుకుంటూ కనీసం నియమకాయల ఊసే ఎత్తని పరిస్థితిలో ఉందని, కొట్లాడితే గాని ఉద్యోగం నోటిఫికేషన్ ఇయ్యని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు 20వేల పైచిలుకు ఖాళీ ఉన్నాయని, వాటికి వెంటనే మెగా డీఎస్సీ వెయ్యాలని డిమాండ్ చేశారు. మూడు లక్షల పైగా



డీఎస్సీ అభ్యర్థులు ఉద్యమాలు చేస్తే కొండను తవ్వి ఎలకను పట్టినట్టుగా 5వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఖాళీల భర్తీ కోసం అర్హత పరీక్షా రాస్తున్న రోజునే మెడికల్ కాలేజ్ ప్రారంభం పేరిట కృతజ్ఞత సభ పెట్టడం సిగ్గుచేటన్నారు. బైపాస్ రోడ్ మెడికల్ కాలేజ్ ప్రారంభించి, అక్కడే విశాలమైన స్థలంలో సభ నిర్వహించకుండా, పట్టణ నడిబొడ్డున నిర్వహించడం నిరుద్యోగులపై ఉన్న ప్రేమకు అద్దం పడుతుందన్నారు. ఈ సభ నిర్వహణ వల్ల అధికార యంత్రాంగం గందరగోళానికి గురై ఒక సెంటర్లో అందించాల్సిన పేపర్లు మరో సెంటర్లో ఇవ్వడం వల్ల అభ్యర్థులకు తీవ్ర నష్టం జరిగిందని వారు తెలిపారు.

వీటివల్ల అభ్యర్థులు ఆందోళనల కు గురి అవుతున్నారని వారి అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని వెంటనే వైట్నర్ పెట్టిన ఓఎంఆర్ షీట్లను పరిగణలోకి తీసుకొని అభ్యర్థులను క్వాలిఫైడ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుద్యోగుల కోపానికి గురికావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగ పక్షాన నిలబడి ఉద్యోగం నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఇచ్చిన నోటిఫికేషన్లకు ఎలాంటి అవకతవకలు లేకుండా సజావుగా జరిగేట్లుగా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో రాష్ట్రంలో నిరుద్యోగులందరినీ ఏకం చేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు రాజు, మధు, మహేష్, ప్రశాంత్, హరినాథ్ తదితురులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో ఎబిసిడి వర్గీకరణ బిల్లు ఆమోదించాలి



మంచిర్యాల, సెప్టెంబర్ 16 (మనం న్యూస్ ) : పార్లమెంటులో ఎబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని మంచిర్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది. మంచిర్యాల జిల్లా తాండూర్, బెల్లంపల్లి లలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ గుండా థామస్, జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య, నాతరి స్వామిలు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ ఎస్సీ వర్గీకరణ బిల్లుకి చట్టబద్ధత కల్పించాలని కోరారు. అలాగే అంగన్వాడి టీచర్లకు దీక్ష కు మద్దతు పలికారు. ఎమ్మార్పీఎస్ దీక్షను సీనియర్ దళిత పోరాట యోధుడు, నాయకుడైన బూడిది గోపాలకృష్ణ మాదిగ ప్రారంభించారు. ఈ దీక్షలో తాండూరు మండల ఇంచార్జ్ జిలకర శంకర మాదిగ, మండల ఇంచార్జ్ కాసిపేట కృష్ణ మాదిగ, సీనియర్ నాయకులు కుశనపల్లి లక్ష్మి మాదిగ, రాజీవ్ నగర్ గౌరవాధ్యక్షులు ఐల నర్సింలు మాదిగ, ఎం ఎస్ పి తాండూర్ మండల కన్వీనర్ పులగం రవి, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ సునని తరంగి మాదిగ, మాదారం అధ్యక్షుడు సముద్రాల ఆనంద్ మాదిగ, ఇప్ప అశోక్ మాదిగ, కుమార్ మాదిగ, ఎమ్మెస్పి నాయకులు కుమార్ మాదిగ, ఎండి జావిద్, ఐల స్వామి, ఇప్ప శీను, ఎమ్మార్పీఎస్ రాజీవ్ నగర్ గ్రామ అధ్యక్షుడు గుడిసెల సంతోష్ మాదిగ, మరియు బెల్లంపల్లి దీక్షా శిబిరంలో మ్మార్పీఎస్ దీక్ష శిబిరంలో పెరిక పల్లి స్వామి, గడ్డం శ్రీను, కలువలు తిరుపతి, చంద్రశేఖర్, పోషం, శేఖర్, జిల్లపెల్లి శివకుమార్, శిబిరంలో పాల్గొన్నారు.

## చరిత్రను వక్రీకరిస్తే బిజెపికి గుణపాఠం తప్పదు

### సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి



జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మతం రంగు పులిమి చరిత్రను వక్రీకరిస్తే బిజెపికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి హెచ్చరించారు. శనివారం పాత మార్కెట్ ఆవరణలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా కొప్పుల శంకర్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వాసుదేవరెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుషత్వానికి, దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజలే సాయుధులై తిరగబడి 3వేల గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసుకొని, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసి 4వేల మంది అమరులైన రైతాంగ పోరాట చరిత్ర అసాధారణమైందన్నారు. రాష్ట్రంలో 1946 నుండి 1951 వరకు తెలంగాణలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా తిరుగుబాటుకు నాయకత్వం వహించింది ఆనాడు ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల భూమి పంచి నాలుగున్నర వేల మంది అమరవీరులను రక్త తర్పణ చేసి వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొనసాగిస్తే కేంద్రంలో ఉన్న బిజెపి పాలకులు ఈ పోరాటాన్ని విమోచన దినంగా పేర్కొంటూ ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు చేసిన పోరాటంగా తప్పుడు వక్రీకరణలు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ సమైక్యతను ప్రజల ఐక్యతను దెబ్బతీస్తూ మత ప్రాతిపదిక మీద ఈ దేశ, ఈ రాష్ట్ర ప్రజలని విడగొట్టాలని బిజెపి ప్రయత్నిస్తున్నదని రాష్ట్ర ప్రజలందరూ దీనిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని ఈ చరిత్రను ఎవరూ చెరిపివేయలేరని పేర్కొన్నారు. ముమ్మాటికి నాటి సెప్టెంబర్ 17 విలీన దినమేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, దండిగారి సతీష్, బాసిర సంపత్ రావు, తిప్పర బోయిన శ్రీకాంత్, జక్కుల రమేష్, నాయకులు రావుల ఓదెలు, బిజిగిరి శ్రీకాంత్, మారేపల్లి కిరణ్, గీరా రాజకుమారి, కన్నం సదానందం, సారయ్య, మల్లయ్య, వైకుంఠం, రవీందర్రావు, పి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజలకు మెరుగైన సేవలందించాలి

## ఎస్పీ సురేష్ కుమార్



కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఎస్పీ సురేష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోనెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అధికారులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసులలో ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి, ఏ ఏ అంశాలు క్రోడికరించాలనే తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి ఛాలెంజ్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి, క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేస్తూ వారి యొక్క పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. జిల్లాలో ఎక్కువగా నేరాలు జరిగే ప్రాంతాల్లో హాట్ స్పాట్ లను ఏర్పాటు చేసి అదునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి క్రైమ్ మ్యాపింగ్ తయారు చేసి అక్కడ నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి సిసి కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలోఆయా గ్రామాల విపిఓలు పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో , నిమజ్జనం అయ్యేవరకు పకడ్బందీగా భద్రత కల్పించాలి.రానున్న ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం లోక్ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురికి ఎస్పీ ప్రశంస పత్రాలు అందించారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ డిఎస్పీ శ్రీనివాస్, కాగజ్ నగర్ డిఎస్పీ కరుణాకర్, ఎస్‌బి సిఐ రాణాప్రతాప్, డిసిఆర్‌బి సిఐ రమేశ్, సిసిఎస్ సిఐ ముత్యం రాజు, జిల్లా సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, డిపిఓ ఎఓ శ్రీనివాస్ రెడ్డి, ఐటి కోర్, డిసిఆర్‌బి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇటుక లారీ బోల్తా ద్విచక్ర వాహనదారుడు మృతి



సుల్తానాబాద్,సెప్టెంబర్ 16 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామం వద్ద రాజీవ్ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శివపల్లి గ్రామానికి చెందిన అమ్ముల బుచ్చయ్య అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యారు. పెద్దపల్లి నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఇటుక లారీ అదుపుతప్పి రోడ్డుపైన పడిపోయింది. అదే సమయంలో శివపల్లికి చెందిన వ్యక్తి ఆవులకు పశు గ్రామం పట్టుకొని వెళుతున్న క్రమంలో ఒకసారిగా పడిపోయిన ఇటుక లారీ కింద పడి చనిపోవడంతో రాజీవ్ రహదారి పైన ఉద్రికత్త నెలకొంది. సంఘటన స్థలానికి సుల్తానాబాద్ సీఐ జగదీష్,ఎస్సై విజయేందర్,ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ,పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## జీఓ76 ఇండ్ల పట్టాల లబ్దిదారుల సర్వే



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 18వ వార్డు రామ్ నగర్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జీఓ 76 ఇండ్ల పట్టాలు 7వ విడత పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం మందమర్రి అర్ఐ నవనీత్ సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ ఇప్పటివరకు దరఖాస్తూ చేసుకున్న వారిలో 50మంది లబ్దిదారుల సర్వే పూర్తి చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి గంటాలమ్మ,మూర్తి,బిఆర్ఎస్ వార్డ్ ఇంచార్జ్ కొండ కుమార్,యువ నాయకులు పాసిగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల స్థాయి కబడ్డీ, స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్ పోటీల్లో సత్తా చాటిన శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు



మంచిర్యాల, సెప్టెంబర్ 16 (మనం న్యూస్ ): మంచిర్యాల గర్మిల్ల శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు మూడు రాష్ట్రాల స్థాయి కబడ్డీ, స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్ పోటీలలో పాల్గొని తమ సత్తా చాటారని పాఠశాల ప్రధానాచార్యులు రాజు తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన విద్యార్థులకు అభినందనసభలో ఆయన మాట్లాడుతూ మూడు రాష్ట్రాల స్థాయిలో కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలకు కలిపి హైదరాబాద్ లో ఈ నెల 2,3,4 తేదీల్లో జరిగిన కబడ్డీ పోటీలలో ద్వితీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. శాలిని (కెప్టెన్ ), స్పందన (వైస్ కెప్టెన్ ), వైష్ణవి, అంజలి, అక్షయ, ఎం.అంజలి, వాణి, ద్విజని విద్యార్థులు ఈ ఘనత సాధించారన్నారు. అదేవిధంగా కల్వకుర్తిలో ఈ నెల 12, 13 తేదీల్లో జరిగిన స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్ పోటీల్లో విద్యార్థి బి.కార్తిక్ ప్రథమ బహుమతి సాధించినట్లు తెలిపారు. పాఠశాలకు ఇంతటి పేరు తెచ్చిన విద్యార్థులకు ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు అన్నపూర్ణ, పాఠశాల కార్యదర్శి చందూరు మహేందర్ లు పాల్గొని బహుమతులను అందించారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



రామగిరి,సెప్టెంబర్ 16 మనం న్యూస్ : వినాయక చవితి పార్వదినని పురస్కరించుకొని పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాలను ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు,జిఎం ఆఫీస్ సిబ్బందికి అందజేశారు. కాలుష్య నీయంత్రనా మండలి వారు తయారు చేసిన విగ్రహాలను,సేవ సమితి వారు తయారు చేసిన విగ్రహాలని,ఈ సందర్భంగా పంపిణీ చేశారు. అలాగే సోమవారం నాడు సుమారు 500 విగ్రహాలను కాలనీ వాసులకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా జీఎం ఉద్యోగులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ ఉద్యోగుల మట్టి విగ్రహాలను వాడి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్విరన్మెంట్ అధికారి రాజారెడ్డి,సివిల్ డిజిఎం పద్మరాజు,ఎఎస్ఓ వెంకట రమణ,పర్సనల మేనేజర్ రవీందర్‌రెడ్డి,క్వాలీటీ అధికారి సత్యనారాయణ,ఐటి మేనేజర్ రాజేశ్వరి,అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అందరు సహకరించాలి

## టోల్ ఫ్రీ, క్యూఆర్ కోడ్ గోడప్రతి ఆవిష్కరణ

## ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు సుదర్శన్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 16 (మనం న్యూస్)ః అధికారులతో పాటు ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే పూర్తి ఆరోగ్యవంతమైన ఓటరు జాబితాను రూపొందించగలుగుతామని రోల్ అబ్జర్వర్ సి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈఆర్ఓ, ఏఈఆర్ఓ, వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్యవంతమైన ఓటరు జాబితాను రూపొందించడానికి బూత్ స్థాయి అధికారులతో పాటు పార్టీల తరపున కూడా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు మార్పు, పొరపాట్లు, బదిలీలున్నట్లయితే సత్వరం వాటిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పొలిటికల్ పార్టీలు క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించినట్లయితే వాటిని జిల్లా ఎన్నికల అధికారికి గాని, రోల్ అబ్జర్వర్ కు గాని చరవాణిలకు సంక్షిప్త సందేశాల రూపంలో తెలియజేసినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. ఎలక్షన్ క మిషన్ జారీ చేసిన తేదీల్లో ఎటువంటి మార్పులు చేయడానికి వీలు ఉండదు కాబట్టి ఆ తేదీల్లోగా పటిష్టమైన ఓటరు జాబితాను రూపొందించాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి మాట్లాడుతూ జిల్లాలో అగస్టు 21, 2023 నాటికీ జిల్లాలో 10లక్షల13వేల937 ఓటర్లు ఉన్నారని అందులో 5లక్షల2వేల038 పురుషులు, 5లక్షల11వేల852 మహిళలు, 47 మంది థర్డ్ జెండర్లు ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. ఎన్ఆర్ఐ 116, సర్వీస్ ఓటర్లు 583 కూడిన 2వ ఎస్ఎస్ ఆర్ డ్రాఫ్ట్ రోల్ ను ప్రచురించి పొలిటికల్ పార్టీలకు అందించినట్లు తెలిపారు.



వాటిపై అభ్యంతరాలను స్వీకరించడానికి అగస్టు 26, 27 తేదీల్లో సెప్టెంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించిన స్పెషల్ క్యాంపేయిన్ లను, 1338 పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ క్యాంపెయిన్ లను నిర్వహించి 8,223 ఫామ్ 6 లను, 1051 ఫామ్ 7, 1824 ఫామ్ 8 లను స్వీకరించినట్లు తెలిపారు. జులై16 నుండి అగస్టు 15 ఈఆర్ఓ నెట్ ద్వారా 61048 ఫామ్ 6, 6ఏ,7 8 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని వాటిపై వివిధ స్థాయిలలో చర్యలను తీసుకోనున్నట్లు వివరించారు. ఈ నెల 19 లోగా వచ్చిన అభ్యంతరాలు, ఆక్షేపణలను సవరించుకోవడానికి అవకాశాన్ని కల్పించడం జరిగుతుందని, అనంతరం 28 వరకు వచ్చిన ఆక్షేపణలు, అభ్యంతరాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు అక్టోబర్ 4 న ఫైనల్ పబ్లికేషన్ ఆఫ్ ఎలక్టోరోల్ ను ప్రచురించనున్నట్లు వివరించారు. జిల్లాలో నాలుగు నియోజక వర్గాలలోని 1338 పోలింగ్ కేంద్రాల కొరకు ఈఆర్ఓ లను, ఎఈఆర్ఓ లను నియమించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ప్రతి బుధవారం పొలిటిక్ పార్టీలతో సమావేశాన్ని కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. జెండర్ రేషియోలో తేడాలను గుర్తించిన పోలింగ్ కేంద్రాల్లో క్షేత్రస్థాయిలో బిఎల్ఓల ద్వారా పరిశీలించేలా చూడడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 3లక్షల66వేల289 ఇండ్ల ద్వారా సర్వే నిర్వహించి 3వేల707 నూతన ఓటర్లను గుర్తించి ఫామ్-6 ద్వారా నమోదు చేయించినట్లు తెలిపారు. 493 డూప్లికేట్ ఓటర్లను, 3009 మంది చనిపోయిన ఓటర్లను గుర్తించి ఫామ్-7 ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా 45 మంది శాస్వత బదిలీ అయినవారిని, 1299 సవరణ చేయాల్సిన వాటిని ఫామ్ 8 ల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా నాలగు నియోజక వర్గాలలోని 41663 పిడబ్ల్యుడి ఓటర్లను గుర్తించడం జరిగిందని వారందరి కొరకు ఏర్పాట్లను చేయడం జరుగుతుందని తెలిపారు.

ఆరోగ్యవంతమైన తుది ఓటరు జాబితాను రూపొందించడం కేవలం బిఎల్ఓల బాద్యత కాదని వారితో పాటు ప్రజలు, పార్టీలకు చెందిన ఎంజెట్లు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో పేరు తనిఖీ చేసుకోవడానికి క్యూఆర్ కోడ్, 1950 టోల్ ఫ్రీ నెంబరుతో రూపొందించి గోడప్రతిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ఎస్. రాజు, ఇంచార్జ్ డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్డిఓ కె. మహేశ్వర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఎస్పి గాలి అనిల్ కుమార్, కాంగ్రెస్ రహమత్ హుస్సేన్, బిజెపి బండ రమణారెడ్డి, సిపిఐఎం మిల్కూరి వాసుదేవ రెడ్డి, బిఆర్ఎస్ సత్తినేని శ్రీనివాస్, ఏఐఎంఐఎం అబ్బాస్ సమీ, టిడిపి కళ్యాడపు ఆగయ్య, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

## బిజెపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

మంచిర్యాల, సెప్టెంబర్ 16 (మనం న్యూస్ ) : తెలంగాణా విమోచన దినోత్సవాన్నిఅధికారికంగా నిర్వహించడంతో పాటు తెలంగాణ కోసం అమరులైన వారందరి చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా శనివారం బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్దనున్న సింగరేణి కార్మికుని విగ్రహానికి పూలమాలలు వేశారు. శ్రీరాంపూర్ బస్ స్టాండ్ నుంచి , సీసీసీ కార్నర్, మంచిర్యాల పట్టణం లోని ఐబీ చౌరస్తా, బెల్లంపల్లి చౌరస్తా మీదుగా బిజెపి జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్, రాష్ట్రపతి నిలయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చరిత్రను తప్పు దోవ పట్టించడానికి సమైక్య దినోత్సవాన్ని నిర్వహిస్తోందని ఆరోపించారు. అధికారంలోకి రాకముందు కెసిఆర్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జరుపుతామని చెప్పినప్పటికీ గత 9 సంవత్సరాల నుంచి కేవలం ఎంఐఎంపార్టీ ప్రభావంతో మైనారిటీ ఓట్ల కోసం విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం లేదని విమర్శించారు. వచ్చే ఏడాది బీజేపీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు. దాంతో పాటు ఆదివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదివారం విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ యోజన ప్రారంభిస్తున్నారని దీని



పెద్ద ఎత్తున మంచిర్యాల నియోజక వర్గంలో ఉన్న 18 బి.సి.లకు సంబంధించిన కుల సంఘ నాయకులందరు పెద్ద ఎత్తున జరుపుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం అలాగే విశ్వకర్మ జయంతిని కూడా పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు ఈ వేడుకల్లో ప్రజలందరు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రజినిష్ జైన్, మోటపలుకుల తిరుపతి, బోద్దున మల్లేష్, జోగుల శ్రీదేవి, సత్రం రమేష్, అమీరిషెట్టి రాజు, బోయిని దేవేందర్, సంపత్, తోట తిరుపతి, కుర్రే చక్రి, రెడ్డిమల్లా అశోక్, రాకేష్ రేన్వా, కొండ వెంకటేష్, సిరికొండ రాజు, అన్వేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ క్రీడలలో సత్తా చాటిన ఐపిఎస్ పాఠశాల విద్యార్థులు



సుల్తానాబాద్, సెప్టెంబర్ 16 మనం న్యూస్ ః సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సెయింట్ మేరీ పాఠశాలలో మూడు రోజుల పాటు జరిగిన మండల స్థాయి క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. సుల్తానాబాద్ మండ ల ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్-17 ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి,అండర్-17 ఇయర్స్ బాలురు మొదటి బహుమతి,అండర్-14 ఇయర్స్ బాలురు మొదటి బహుమతి సాధించగా,వాలీబాల్ పోటీలలో అండర్-14 ఇయర్స్ బాలికలు రెండో బహుమతి సాధించారు. అదేవిధంగా కోకో పోటీలలో అండర్-14 ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందగా అండర్-14 ఇయర్స్ బాలికలు రెండవ బహుమతి గెలుపొందారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్‌కుమార్,ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా,విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబరిచి రాణించాలని కోరారు. క్రీడల వల్ల శారీరానికి కావాలసిన వ్యాయామం,ఆరోగ్యం,దృఢంగా ఏర్పడుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,ఇక్బాల్,శివ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీల్లో రికార్డులు అప్పచెప్పని అటవీశాఖ,పంచాయతీరాజ్ శాఖ అధికారులు



ముత్తారం,సెప్టెంబర్ 16 మనం న్యూస్ ః జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులలో సామాజిక తనిఖీ కేంద్రం బృందం గత నెల 28 వ తేదీన అన్ని శాఖలకు రికార్డులు అప్పజెప్పి లని ఆదే శించగా అటవీశాఖ ,పంచాయతీరాజ్ శాఖ అధికారులు మాత్రం తమకు ఏమి సంబంధం లేనట్టు శనివారం ఎంపిడివో కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించగా ఈ ప్రజా వేదికలో ఆ శాఖ అధికారులు రికార్డులు అప్పజెప్పలేదని అధికారులు చెప్పడం తో అక్కడికి వచ్చిన ప్రజాప్రతినిధులు ప్రజలు అన్ని శాఖలలో ఎంతో కొంత అవినీతి జరిగినప్పటికి రికార్డులు అప్పజెప్పని అధికారులు.పంచా యతీరాజ్ శాఖ అధికారులు మాత్రం రికార్డులను అప్పచెప్పకపోవడంపై ఇందులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ప్రజలు భావిస్తున్నారు. ముత్తారం మండలంలోని పోతారం,హరిపురం నర్సరీలలో జరిగిన పనుల గురించి అధికారులు రికార్డులు ఎందుకు అప్పజెప్పలేదని ప్రజలు అటవీశాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం పథకాన్ని విజయవంతం చేసేందుకు కోట్లు ఖర్చుపెట్టి నర్సులను ఏర్పాటు చేసి వాటిని సంరక్షించేందుకు నిధులు మంజూరు చేస్తుండగా అటవీశాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై డిఆర్డి శ్రీధర్‌ను పత్రిక విలేకరులు వివరణ కోరగా అటవీశాఖ,పంచాయతీరాజ్‌శాఖ అధికారులు తర్వాత రికార్డులు అప్పచెబుతారని చెప్పారని అనడం ఎన్నో అనుమానాలకు తావిస్తుంది. అధికారులే తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్,డివిఓ కొమురయ్య, ఎస్ఆర్పి కొమురయ్య,ఆడిట్ డి వివో గణేష్,ఎంపిపి జక్కుల ముత్తయ్య,ఎంపిడివో శ్రీనివాస్,ఎంపిఓ వేణుమాధవ్,ఏపివో దయామని ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిరుతల రామాయణ పట్టాభిషేక బృందానికి లయన్స్ క్లబ్ విరాళం



సుల్తానాబాద్ ,సెప్టెంబర్ 16 మనం న్యూస్ ః ల యన్స్ క్లబ్ సుల్తా నాబాద్ ఆధ్వర్యం లో సుల్తానాబాద్ మండల పరిధి లోని నారాయణ పూర్ గ్రామంలో గ్రామీణ కళాకారులను ఆదుకోవడంతో పాటు ప్రజల్లో అధ్యాత్మిక భావన పెంపొందించడంలో భాగంగా చిరుతల రామాయణ పట్టాభిషేక బృందం ప్రతినిధులకు శనివారం పూర్వ అధ్యక్షులు లయన్ దీకొండ భూమేష్ కుమార్ భకితతో 3016/- రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా కోఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్,పూర్వ అధ్యక్షులు దీకొండ భూమేష్ కుమార్,కోశాధికారి రాయేల్ల నవీన్,నల్ల శ్రీనివాస్,చిరుతల రామాయణ,పట్టాభిషేక బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ జాతీయ సమైక్యత వేడుకలు

### ఉదయం 9గంటలకు జాతీయ పతాకావిష్కరణ

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



పెద్దపల్లి, సెప్టెంబర్ 16(మనం ప్రతినిధి): సెప్టెంబర్ 17న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను స్థానిక సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో ఉదయం 9గంటలకు నిర్వహించనున్నట్లు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవ వేడకలలో ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసన మండల ప్రభుత్వ చీఫ్ విఫ్ తానిపర్తి భానుప్రసాద్‌రావు జిల్లా కలెక్టరేట్ సముదాయ ఆవరణలో ఉదయం 9గంటలకు నిర్వహించే వేడుకలలో పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పేర్కొన్నారు.

### బొగ్గు గని కార్మికుల జీతాల పెంపుపై

## అభ్యంతరం లేదు

### కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

మంచిర్యాల, సెప్టెంబర్ 16 (మనం న్యూస్ ) :బొగ్గుగని కార్మికుల 11 వ వేతన ఒప్పందానికి వ్యతిరేకంగా కోల్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యుల నిర్ణయం సరైంది కాదని, ఈ కారణంగా బొగ్గు పరిశ్రమలో తీవ్ర ఆందోళనలు మొదలవుతాయని, బొగ్గు పరిశ్రమ లో పనిచేస్తున్న అన్ని సమాఖ్యాల ప్రతినిధులు ఒక వైపు ఆందోళనలకు సిద్దమవుతుంటే మరోవైపు కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా తరపున అధ్యక్షుడు కే.ఎన్.సింగ్ వివరణ ఇచ్చారు. తమ అసోసియేషన్ కాని ,అధికారులు కానీ బొగ్గు గని కార్మికుల జీతాల పెంపుకు వ్యతి రేకం కాదని, పెంచితే అభ్యంతరం లేదన్నారు. ఏ-1 ఉద్యోగులకంటే ఈ-3 గ్రేడ్ అధికారుల వేతనం ఎక్కువ ఉందని కోల్ ఇండియా మళ్లీ అప్పీల్ చేయడం సరి కాదన్నారు. కోల్ ఇండియా నిర్ణయాన్ని , తప్పుడు వాదనలను అసోసియేషన్ ఎన్నో లేఖల ద్వారా వ్యతిరీకిన్చిందని తెలిపారు . బొగ్గుగని కార్మికుల 11 వ వేతన ఒప్పందం భారత ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించిన మార్గదర్శకాలకు అనుగుణంగా లేవని , కోల్ ఇండియా మరియు ,సింగరేణి అధికారులు మరియు, ఉద్యోగుల మధ్య స్పష్టమైన వేతన వివాదం ఉందని అన్నారు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కానీ అసోసియేషన్ కు ఏ కోర్ట్ కేసుతో సంబంధం లేదని, కొంత మంది వ్యక్తులు వారి వ్యక్తిగత సామర్థ్యంతో రిట్ పెటిసన్ దాకలు చేసారని , దానికి మా అసోసియేషన్ ఎలాంటి బాధ్యత వహించదని అంటూ బొగ్గుగని కార్మికుల 11 వ వేతన ఒప్పందాన్ని తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు కార్మికుల జీతాల పెంపుపై ఎలాంటి అబ్యంతరాలు లేవని ఐతే జీతాల వ్యత్యాసాన్ని తొలగించి తగు చర్యలు తీసుకోవాలని 2011 నుంచి తమ అసోసియేషన్ పోరాడుతోందని కెఎన్.సింగ్ తెలిపారు.

### దాడి ఘటనపై సిపికి ఫిర్యాదు చేసిన రమ్యారావు

కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 16 (మనం న్యూస్)ః నగరంలోని రాంనగర్, ఎస్సారార్ కళాశాల వద్ద కాంగ్రెస్ పార్టీ విజయభేరి కార్యక్రమ పోస్టర్‌లను అతికిస్తోన్న వారిపై శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటనపై కాంగ్రెస్ సీనియర్ నేత రేగులపాటి రమ్యా రావు శనివారం పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రమ్యారావు మాట్లాడుతూ ఇలాంటివి పిరికిపందల చర్యలని అన్నారు. తనను రాజకీయంగా ఓర్వలేని వ్యక్తులు దమ్ముంటే తనతో నేరుగా కొట్లడాలని సవాల్ విసిరారు. ఇలాంటి పిరికిపంద చర్యలకు భయపడేది లేదని ఏది ఏమైనా రాజకీయం గా న్యాయపరంగా ఎదుర్కొని ఎన్నికల్లో పోటీ చేసి తీరుతానని అన్నారు.

## పంట రుణమాఫీపై

# అవగాహన సదస్సులు



తిమ్మాపూర్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నుస్తు లాపూర్, తిమ్మాపూర్, మల్లాపూర్, పర్లపల్లి, రేణికుంట గ్రామాల్లోని రైతువేదికలలో శనివారం రైతులకు పంట రుణమాఫి పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ అధికారులు పాల్గొని రైతులకు రైతు రుణమాఫీ పై వివరించారు.

ఈ సందర్భంగా అకౌంట్ క్లోజ్ ఐనా రైతులకు కూడా వారి సేవింగ్ అకౌంట్ లేదా రైతు బంధు అకౌంట్ లలో అమౌంట్ పడతాయని, అలాగే ఒకవేళ లోను పొందిన రైతు మరణించి వుంటే వల్ల ఫ్యామిలీ సర్టిఫికెట్ ను బ్యాంక్ లో అందజేసినట్లయితే వారికి కూడా రుణమాఫీ వర్తిస్తుంది అని, పంట రుణమాఫీ పై ఉన్న అను మానాలు, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సురేందర్, ఉద్యాన వన శాఖ అధికారి స్వాతి, ఆయా గ్రామాల స్థానిక సర్పంచులు రావుల రమేష్, మధాడి భారతి, దన్నమనేని శోబా- నర్సింగావు, ఎంపీటీసీ లు కొత్త తిరుపతి రెడ్డి, ముప్పి డి సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ బేతి తిరుపతి రెడ్డి, ఆత్మచైర్మన్ పాశం అశోక్ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు మొరపెల్లి రాజిరెడ్డి, బుమ సదానదం, వ్యవసాయ విస్తరణ అధికారులు స్వామి, షభాన, ప్రవీణ్, రఘు, భావన, బ్యాంక్ అధికారులు గౌతమి, వెంకట్రజం, ఆంజనేయులు, రోహన్ కార్తిక్, వంశీ కృష్ణ, ఉపాధి హామీ టిఏలు హరీష్, శేఖర్, రైతు బంధు సమితి సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వరరావు సేవలు చిరస్మరణీయం

### ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి



హుజురాబాద్ రూరల్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్)ః సింగాపూర్ పెద్ద దొరగా పేరొందిన మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల రాజేశ్వర్ రావు ఈ ప్రాంతానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ పాడి కౌషిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజూరాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద వొడితల రాజేశ్వరరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి రాజేశ్వరరావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన ఈ ప్రాంతానికి చేసిన సేవలు ప్రజలు ఎవరూ మర్చిపోరన్నారు. ఆయన నడిచిన బాటలోనే నేటి రాజకీయ నాయకులు నడవాలన్నారు. రాజేశ్వర్‌రావు నేటి తరానికి మార్గదర్శి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ఒడితల ప్రణవ్ బాబు, హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## మట్టి గణపతితోనే ప్రకృతి సమతుల్యం సాధ్యం

### డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగయ్య

లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 16(మనం న్యూస్ ): మట్టి గణపతితోనే ప్రకృతి సమతుల్యం సాధ్యమని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగయ్య అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి ప్రతిమలు తయారు చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సకల దేవతల కంటే ముందుగా పూజలు అందుకునే విఘ్నేశ్వరుడు బుద్ధి, సిద్ధి వినాయకుడుగా ప్రసిద్ధికెక్కినట్లు తెలిపారు. జ్ఞానానికి ప్రతి రూపంగా నిలిచే గణపతి పూజ హిందూ సంప్రదాయంలో ఎంతో విశిష్టతను కలిగివుందన్నారు. తొమ్మిది రోజుల పూజలలో భాగంగా రసాయన సమ్మేళనలతో తయారుచేసే గణపతి ప్రతిమలకు ప్రజలు దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తూ మట్టి ప్రతిమలను రూపొందించినట్లు వివరించారు. మట్టి గణపతే మహా గణపతి అనే నినాదం తో ప్రకృతికి దగ్గరగా విద్యార్థులచే మట్టి విగ్రహాలు తయారు చేశామన్నారు. అంతకుముందు పలువురు విద్యార్థులు తమ తమ విగ్రహాలు కాలేజ్ ఆవరణలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంటర్నల్ క్వాలిటీ కంట్రోల్ ఆడిటర్, వృక్ష శాస్త్ర విభాగాధిపతి సవిత, అధ్యాపకులు డాక్టర్ చంద్ర శేఖర్,శ్రీనివాస్,హరీష్, శ్రీలత, సురేష్, సంధ్య రాణి, కవిత, అరుణ, అపూర్వ, సౌమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటరు తుది జాబితా

## రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చాంగ్థూ

నిజామాబాద్, ప్రతినిధి సెప్టెంబర్ 16 (మనం న్యూస్): ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన జరగాలని ఓటరు జాబితా పరిశీలకులు, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చాంగ్థూ సూచించారు. శనివారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి నిజామాబాద్ అర్బన్, రూరల్, ఆర్మూర్, బాల్కొండ, బోధన్, బాన్సువాడ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. చాంద్రాయనపల్లి, పెర్కిట్, శ్రీరాంపూర్ పాఠశాలల్లో కొనసాగుతున్న పోలింగ్ స్టేషన్లతో పాటు, నిజామాబాద్ అర్బన్ పరిధిలోని మోడరన్ పబ్లిక్ హైస్కూల్, ఎడపల్లి మండలం జానకంపేట్, వర్ని మండలంలోని సత్యనారాయణపురంలో గల పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెండవ విడత ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా వచ్చిన దరఖాస్తులు, మార్పులు, చేర్పులను కోరుతూ ఓటర్ల నుండి సేకరించిన నిర్ణీత నమూనా ఫారాలను, రిజిస్టర్లలో వాటిని నమోదు చేసిన వివరాల తీరును పరిశీలించారు. గత ఏడాది నవంబర్ 09 నుండి ఇప్పటివరకు జిల్లాలో చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాల నిర్వహణ తీరుతెన్నుల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వివరించారు. ఈ సందర్భంగా క్రిస్టినా బిఎల్ఓలు, సూపర్వైజర్లకు ఓటరు నమోదు, మార్పులు-చేర్పులకు సంబంధించి అనుసరిస్తున్న పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన కొత్త ఓటర్ల నుండి స్పందన ఎలా ఉంది అని ఆరా తీశారు. ఓటరు నమోదు కార్యక్రమం గురించి గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారా, ఇంటింటి సర్వే సందర్భంగా గమనించిన అంశాలేమిటీ తదితర వాటిని ఆరా తీశారు. మృతి చెందిన ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించే ముందు కుటుంబ సభ్యుల ద్వారా నిర్ధారణ చేసుకోవాలని, మరణ ధ్రువీకరణ పత్రం లేకపోయినా సంబంధిత మున్సిపల్, గ్రామ పంచాయతీ నుండి సేకరించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇతర ప్రాంతానికి వలస వెళ్లిన వారి గురించి సంబంధిత పోలింగ్ కేంద్రం అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రత్యేక శిబిరాలు, ఇతరాత్ర కార్యక్రమాల సందర్భంగా నేరుగా వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేసి, క్షేత్రస్థాయి పరిశీలనను వెంటవెంట పూర్తి చేయాలని సూచించారు.

**: రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం :**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఓటరు జాబితా పరిశీలకులు క్రిస్టినా జెడ్ చాంగ్థూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఓటర్ల నమోదు, మార్పులు-చేర్పులు కోరుతూ దాఖలైన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ ఆమె దృష్టికి తెచ్చారు. రాజకీయ పార్టీల ప్రతినిధులను ఉద్దేశించి పరిశీలకులు



క్రిస్టినా మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నియమ, నిబంధనలు తు.చ తప్పకుండా పాటిస్తూ, పక్కాగా ఓటరు జాబితా రూపకల్పన జరిగేలా కృషి జరుగుతోందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఈ ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, పూర్తి సహకారం అందించాలని కోరారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఎక్కడైనా పొరపాట్లు, తప్పిదాలను గుర్తిస్తే ఎన్నికల రిటర్నింగ్ అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. బోధన్, నిజామాబాద్ నియోజకవర్గాల పరిధిలో బోగస్ ఓటర్ల నమోదుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలుపగా, క్షేత్ర స్థాయిలో ప్రత్యేక బృందాలతో క్షుణ్ణంగా విచారణ జరిపిస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వివరించారు. బోగస్ ఓటర్లకు ఆస్కారం లేకుండా పక్కాగా తుది జాబితా రూపొందేలా రాజకీయ పార్టీలు క్షేత్ర స్థాయిలో దృష్టి పెట్టాలని పరిశీలకులు సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తిస్తే, వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చొరవ చూపాలన్నారు.18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారి విషయంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని తెలిపారు. ఈ నెల 19వ తేదీ లోపు కొత్త ఓటర్లు అందరు తమ పేర్లు నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం చేస్తూ, అవగాహన కల్పించాలన్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తప్పిపోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, దీనివల్ల పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు లేకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఆస్కారం ఉంటుందని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి.యాదిరెడ్డి, చిత్రామిశ్రా, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, వినోద్ కుమార్, రాజా గౌడ్, ఏఈఆర్ఓ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో మట్టి గణపతుల పంపిణీ



నిజామాబాద్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ రమణారెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన మట్టి గణపతులను శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం గొప్ప విషయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని కోర్టు సైతం సూచించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోనూ ప్రభుత్వ పరంగా మట్టి గణపతుల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో నిరసన దీక్ష



బోధన్, సెప్టెంబర్ 16,(మనం న్యూస్): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శనివారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి గారి భూమయ్య మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ను ఆమోదించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన దీక్షలు 22 తేది వరకు కొనసాగుతాయని తెలిపారు.యావత్తు మాదిగ సమాజం మొత్తం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిపై నమ్మకం పెట్టుకుందని, ఈ తొమ్మిదేళ్ల అధికారంలో వర్గీకరణ బిల్లును చేస్తామని, బిజెపి ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఉండి ఏనాడూ కేంద్ర ప్రభుత్వం మీద బిల్లు కోసం ఒత్తిడి తిసుకరకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ,మల్లికార్జున్ ఖర్గే కేంద్రానికి లేఖ రాయకపోవడం మాదిగలను మోసం చేయడమేనన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన భాధ్యత ఉందన్నారు. కేసిఆర్ మద్దతు తెలపకపోతే తెలంగాణలో మాదిగల సత్తా ఏంటో చూపిస్తాం అని హెచ్చరించారు. ఈ నిరసన దీక్షలో జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోషెట్టి, పట్టణ అధ్యక్షులు తాడెం అబ్బయ్య, నాయకులు గైని రవి కుమార్, కిన్నెర మోహన్, వినోద్, గంగాధర్, సాయిలు, శ్రీనివాస్, అబ్బాయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడే 'పాలకంకులు' కవితా సంపుటి ఆవిష్కరణ

భీంగల్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్): నిజామాబా ద్ జిల్లా కేంద్రంలోని 'కేర్ డిగ్రీ కళాశాలలో ' హరిదా రచయితల సంఘం




క్రియాశీ ల కార్యవర్గ సభ్యురాలు, వర్తమాన యువ కవయిత్రి మాదస్త ప్రణవి కలం నుండి రచించిన 'పాలకంకులు' వచన కవితా సంపుటి ఆవిష్కరణ ఘనంగా నిర్వహిం చనున్నట్లు ప్రముఖ కవి, రామన్నపేట చరిత్ర గ్రంథరచయిత, చరిత్ర పరిశోధకుడు, హరిదా రచయితల సంఘం నిజామాబాద్ జిల్లా కార్యదర్శి కంకణాల రాజేశ్వర్ శనివారం బాల్కొండలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తంగేడు మాసపత్రిక సహసంపా దకుడు తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన రాజు హాజరుకా నున్నట్లు, ఈ సభకు అధ్యక్షులుగా హరసం వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ కవి, వ్యాఖ్యాత ఘనపురం దేవేందర్, గౌరవ అతిథిగా జిల్లా యువజన సమన్వయకర్త, నెహ్రూ యువ కేంద్ర, కుమారి శైలి బెల్లాల్, నవ్య భారతి విద్యా సంస్థల అధినేత క్యాతం సంతోష్ కుమార్, తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రముఖ కవి నరాల సుధాకర్, తెలంగాణ జాగృతి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు అవంతి కుమార్, పుస్తక పరిచయకర్త డాక్టర్ కాసర్ల నరేష్ రావు, సభ నిర్వహణ హాస్య కవి, గంట్యాల ప్రసాద్, ప్రముఖ భావకవి, తిరుమల శ్రీనివాస్ ఆర్య, కవి, సామాజిక సేవకుడు, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు నిర్వహించనున్నారు. పుస్తక ఆవిష్కరణ సభకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఔత్సాహిక ఆసక్తిగల కవయి త్రులు, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని చేయాలని చరిత్ర పరిశోధకుడు, కవి, హరసం జిల్లా కార్యదర్శి కంకణాల రాజేశ్వర్ కోరారు.